ChimataMusic.com

# సన్నజాజికి గున్నమావికి..

**చిత్రం: ముత్యాలపల్లకి (1976)**

**పాడినవారు: S P బాలు, P.సుశీల**

**గీతరచయిత: మల్లెమాల**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

సన్నజాజికి గున్నమావికి పెళ్ళి కుదిరిందీ..
మాటామంతి లేని వేణువు పాట పాడిందీ..

సన్నజాజికి గున్నమావికి పెళ్ళి కుదిరిందీ..
మాటామంతి లేని వేణువు పాట పాడిందీ..

హా హ హా.. ఆ హా హా...

గున్నమావికి సన్నజాజికి పెళ్ళి కుదిరిందీ..
నాదే గెలుపని మాలతీలత నాట్యమాడిందీ..

గున్నమావికి సన్నజాజికి పెళ్ళి కుదిరిందీ..
నాదే గెలుపని మాలతీలత నాట్యమాడిందీ..

ఆహా ఆహా.. ఓహో ఓహో..

## <u>చరణం 1:</u>

పూసే.. వసంతాలు మా కళ్ళలో..

పూలే.. తలంబ్రాలు మా పెళ్ళిలో..

పూసే.. వసంతాలు మా కళ్ళలో..

పూలే.. తలంబ్రాలు మా పెళ్ళిలో..

విరికొమ్మా.. చిరురెమ్మా..

విరికొమ్మా.. చిరురెమ్మా..

పేరంటానికి రారమ్మా..

సన్న జాజికి గున్న మావికి పెళ్ళి కుదిరిందీ..

మాటామంతి లేని వేణువు పాట పాడిందీ..

హా హ హా.. ఆ హా హా...

## <u>చరణం 2:</u>

కలలే.. నిజాలాయె ఈనాటికీ..

అలలే.. స్వరాలాయె మా పాటకీ..

కలలే.. నిజాలాయె ఈనాటికీ..

అలలే.. స్వరాలాయె మా పాటకీ..

శ్రీరస్తూ.. శుభమస్తూ..

శ్రీరస్తూ.. శుభమస్తూ..

అని మీరు మీరు దీవించాలి..

సన్న జాజికి గున్న మావికి పెళ్ళి కుదిరిందీ..

నాదే గెలుపని మాలతీలత నాట్యమాడిందీ..

సన్న జాజికి గున్న మావికి పెళ్ళి కుదిరిందీ..